# ఉమ్మడి వరంగల్ తరంగాలు

హనుమకొండ - వరంగల్ - జనగామ -మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## వన్ నేషన్..వన్ ఎలక్షన్

# నిర్వహించాల్సిందే

ఒక దేశం.. ఒక ఎన్నికతోనే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుంది.

వన్ నేషన్ - వన్ ఎలక్షన్ తోనే అభివృధి సాధ్యం

మోదీ నేతృత్వంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాకారం అవుతుంది

బి.జె.పి జాతీయ అధికార ప్రతినిధి,మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ జాఫర్ ఇస్లాం, బి.జె.పి జాతీయ కార్యదర్శి అనిల్ అంటోనీ



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 16,తరంగాలు** : ఖర్చులు తగ్గాలి.. ఖచ్చితత్వం పెరగాలంటే వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించాల్సిందేనని బి.జె.పి జాతీయ అధికార ప్రతినిధి,మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ జాఫర్ ఇస్లాం, బి.జె.పి జాతీయ కార్యదర్శి అనిల్ అంటోనీ అన్నారు.మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోనీ సిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఫోరం ఫర్ ఐటి ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ కొరకు తెలంగాణ విద్యార్థులు అనే నినాదంతో వన్ నేషన్.. వన్ ఎలక్షన్స్ పై

2



# సీఎంతో ఎంపీ డా.కడియం కావ్య భేటీ

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. కడియం కావ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 16,తరంగాలు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం

2

## మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని పటిష్టంగా

# అమలు చేయాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

3

## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

# జరగకుండా చూడండి

దాస్యం వినయ్ భాస్కర్



2

**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 16,తరంగాలు:** తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.తెలంగాణకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివిన వారిని సైతం నీట్ కౌన్సిలింగ్లో స్థానికులుగా

## కాంగ్రెస్ సిద్ధాంతాలు,పథకాలు

# ప్రతి ఇంటికీ చేరవేయాలి

ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా సాగాలి

ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి

కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండాలి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16,తరంగాలు** :కాంగ్రెస్ సిద్ధాంతాలు ,పథకాలు ప్రతి ఇంటికీ చేరవేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలానికి చెందిన ముఖ్య నాయకులు, ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్లు, విలేజ్ కోఆర్డినేటర్లు, అలాగే వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ



# వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించాల్సిందే



మొదటి తరువాయి

అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా బి.జె.పి జాతీయ అధికార ప్రతినిధి,మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ జాఫర్ ఇస్లాం, బి.జె.పి జాతీయ కార్యదర్శి అనిల్ అంటోనీ , వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ భర్తుర్ శ్రీరాం , ఎబివిపి జాతీయ కార్యవర్గ సభ్యులు గౌతమి అహీర్ రావు, తదితరులు హాజరై విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా మాజీ ఆర్మీ డాక్టర్. లెఫ్టినెంట్ కల్నోల్ బిక్షపతి మాచర్ల , ప్రసిద్ధ క్లాసికల్ డాన్సర్ బారాది విజయ్ కుమార్, రాష్ట్రపతి ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత నక్క స్నేహలత లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పాండే జి, మల్లికారావు, అహన్య రాజ్, కార్తీక్, బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన వివిధ జిల్లాల అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గంట రవి కుమార్, వెంకటేశ్వర్లు, నిషిధర్ రెడ్డి , రమేష్ , మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రావు పద్మ రెడ్డి, డా పగడాల కాళిప్రసాద్, రత్నం సతీష్ షా, న్యాయవాదులు బార్ కౌన్సిల్ సభ్యులు సిరికొండ సంజీవ రావు, రావు అమరేందర్ రెడ్డి, కొత్త రవి, సంజీవ





రెడ్డి, రామకృష్ణ, నర్సింగ రావు, వివిధ జిల్లాల బిజెపి మరియు వాటి అనుబంధ సంస్థల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా సయ్యద్ జాఫర్ ఇస్లాం, అనిల్ అంటోనీ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక దేశ ఆర్థిక ప్రగతికి పునాది అని,సమయం ప్రజాధనం వృధా కాకుండా ఉంటుందన్నారు.1984 లో ఈ ప్రతిపాదనలు వాజపేయి తెచ్చారు. 2019 లో మోదీ ప్రధాని అయ్యాక మళ్ళీ ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇప్పుడున్న ఎన్నికల ప్రక్రియతో కోట్ల రూపాయలు నష్టపోతున్నామని,2047 కల్లా ప్రపంచంలోనే ఆర్థిక ప్రగతిగా భారత్ మారాలంటే వన్ నేషన్.. వన్ ఎలక్షన్ జరగాల్సిందే అన్నారు.ఎన్నికలు నిర్వహించాలంటే అధికారులు ఎన్నో వ్యయప్రయాసలు పడాల్సి వస్తోంది. ప్రస్తుత ఎన్నికల సరళితో ఈ దేశ అభివృద్ధి కుంటుపడుతోంది.ఈ దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే ఈ ప్రక్రియ జరగాల్సిందేనని అన్నారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున్న మద్దతు వస్తోంది. పెహల్గం ఘటన ఉహించుకుంటేనే వణుకొస్తుంది. ఒక విజనరి లీడర్ ఉన్నాడు కాబట్టే ఈ దేశంవైపు ప్రపంచం చూస్తుంది. కాశ్మీర్ లో ఊహించని రీతిలో జరుగుతున్న పర్యాటకం అభివృద్ధి చూసి కొందరు ఓర్వలేక పోతున్నారు. ఆపరేషన్ సింధూర్ పై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాల తప్పుడు మాటలు ప్రజలు నమ్మరు.ఆపరేషన్ సిందూర్ అప్పుడే అయిపోలేదు.. ఇది జస్ట్ స్మాల్ బ్రేక్ మాత్రమే. ఇంకోసారి ఇండియా వైపు చూస్తే అంతుచూస్తాం అని చెప్పాము. మేక్ ఇన్ ఇండియా పేరుతో తయారవుతున్న వస్తువులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో ఆదరణ వస్తోంది. అందుకే ఇవాళ ఆర్థిక స్థాయిలో మనం జపాన్ ను మించిపోయాం. మోదీ నేతృత్వంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాకారం అవుతుందని అన్నారు.

# సీఎంతో ఎంపీ డా.కడియం కావ్య భేటీ

మొదటి తరువాయి



చేకూరుతుందని అభిప్రాయవడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎం ను కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్‌పర్తి మరియు చింతల్‌పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా ఓఆర్ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎంకు విజ్ఞప్తి చేసారు.వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎంను కోరారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేసారు.

# తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడండి

మొదటి తరువాయి

పరిగణించాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తో కలిసి సి.ఎస్ రామకృష్ణ రావు ను దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ కు చెందిన కేంద్ర ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఇతర రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ చదవగా... వారిని సైతం స్థానికులుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు.మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో నాలుగేళ్ల నిబంధనలో భాగంగా ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివిన వారికే స్థానికత అంశాన్ని సవరించాలని కోరారు.ఉద్యోగులు వారి సర్వీస్ రీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న నేపథ్యంలో వారి పిల్లల్ని సైతం వివిధ రాష్ట్రాల్లో చదివిస్తారని అన్నారు.నీట్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో నాలుగేళ్ల స్థానిక అంశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విషయంలో నిబంధనలను సడలించాలని కోరారు. ఈ అభ్యర్థన పై సీఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన, అన్యాయం ఏది జరిగినా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారని తెలిపారు.

# కాంగ్రెస్ సిద్ధాంతాలు,పథకాలు ప్రతి ఇంటికీ చేరవేయాలి



మొదటి తరువాయి

అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా సాగాలి. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. గ్రామ స్థాయిలోనే పార్టీ బలంగా నిలిస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో ముందుకు దూసుకెళ్తుంది అని అన్నారు.అలాగే వారు గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు సూచిస్తూ ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండాలి. కాంగ్రెస్ సిద్ధాంతాలు, పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూడాలి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే మా ముఖ్య ధ్యేయం అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అలాగే గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్స్, మండల ప్రధాన నాయకులు, యువనేతలు, మహిళా నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల సెప్టెంబర్ 16 తరంగాలు**

పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షించారు.నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన



వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ కళాశాల పూర్తి అయితే పరకాల పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు..

## మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని

# పటిష్టంగా అమలు చేయాలి

**మహిళలకు ఆయుధంలా పోష్ చట్టం-2013 పనిచేస్తుంది**
**పోష్ చట్టంపై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలి**
**పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురి కాకుండా**
**అన్ని జిల్లాల్లో పోష్ చట్టం -2013 ను సమర్థవంతంగా అమలు చేయాలి**
**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**





**తిరుపతి, సెప్టెంబర్ 16,తరంగాలు:** మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీ పోష్ చట్టం అమలు, 2013" అనే అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పోష్ చట్టంపై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురి కాకుండా అన్ని జిల్లాలో పోష్ చట్టం -2013 ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు. పది మందికి పైగా మహిళలు పని చేసే సంస్థలలో కమిటీ ఏర్పాటు చేయాలనీ సూచించారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించాలని, ఫిర్యాదులు ఏమైనా ఉంటే విచారణ జరిపి నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు పని ప్రదేశాలలో ఎక్కువగా లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని, పోష్ చట్టం ద్వారా వేధింపులకు గురి చేసే వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయవచ్చని అన్నారు. పని ప్రదేశంలో మహిళలకు భద్రత ఉండటం అనేది చాలా ముఖ్యమని అయితే చాలా మంది స్త్రీలు భయంతో కొన్ని విషయాల్లో వెనకడుగు వేస్తారని తెలిపారు. కానీ వారికి ఆయుధంలా పనిచేసే కొన్ని చట్టాలు ఉన్నాయి. అందులో ఒకటి పోష్ చట్టం-2013 అని తెలిపారు.

## అంగన్వాడి టీచర్లకి పోశన్ బి పడాయి బి శిక్షణ తరగతులు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ డెబోరా.**
**-పోషన్ బి పడాయి బి పై అవగాహన కలిగిన సూపర్వైజర్లచే శిక్షణ.**





**వర్ధన్నపేట ప్రతినిధి,సెప్టెంబర్ 16, తరంగాలు:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషన్ బి పడాయి బి 3రోజుల శిక్షణ తరగతులలో భాగంగా సిడిపిఓ దేబోరా ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి రోజును ఎంపీడీవో కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ, పోషన్ బి పడాయి బి కార్యక్రమంలో 3బ్యాచ్ ల వైజులలో వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం, వర్ధన్నపేట రైతు వేదిక, పర్వతగిరి ఎంపీడీవో కార్యాలయంలలో మూడు సెషన్స్ గా విభజించి ఒక్కో సెషన్ కి 100మందికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు 1 నుండి 3 సంవత్సరాలు కలిగిన పిల్లలకి ఆట పాటలతో గ్రూపుల వైజ్ గా విభజించి విద్యని బోధించడం ద్వారా ఎలా ఆకర్షితులను చేయాలో ఇలా చేయడం ద్వారా వారికి కలిగే లాభాలని ప్రొజెక్టర్ ద్వారా వీడియో రూపకంగా అవగాహన కల్పించారు. సోమవారం రోజున మూడు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా సంగెం,పెర్కవేడు, ధర్మారం, శాంపేట, గీసుగొండ సెక్టార్లలో గల 100మంది అంగన్వాడి టీచర్లకి శిక్షణ పోషన్ బి పడాయి బి పై పూర్తిగా అవగాహన నైపుణ్యం కలిగిన సూపర్వైజర్లు తరగతులు శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులలో టీచర్లకి భోజన సదుపాయం సైతం కల్పిస్తున్నట్టు సిడిపిఓ డెబోరా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్లు చంద్రకళ, విజయలక్ష్మి,లలిత, మాధవిలత, స్వరూప రాణి, ఈశ్వరి, మాధవి, బీసీ అనిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయ హుండీ లెక్కింపు



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16,తరంగాలు :** శ్రీ భద్రకాళీ దేవాలయంలో మంగళవారం హుండీలు లెక్కించారు. రూ.61,58,999 (అరవై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది) ఆదాయం సమకూరిందని,ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేసినట్లు,విదేశీ కరెన్సీ 316 యూ.ఎస్.ఏ డాలర్లు, 15 యు.ఏ. ఈ దిరమ్స్, 70 కెనడా డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఇంగ్లండ్ పౌండ్స్, 100 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ లభించాయి. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం మరియు వెండి తిరిగి హుండీలో వేసినట్లు ఈ.ఓ, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, కురవి కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ డా.బి.శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు టి. వీరన్న,కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఎం.మయూరి, జి. స్రవంతి, ఓ. పూర్ణచందర్,బి. సతీష్,జె. వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్ మరియు ప్రధానార్చకులు భద్రకాళి శేషు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 160 మంది మరియు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత హస్త కల ప్రదర్శన

# అమ్మకాలు ప్రారంభం



**నల్గొండ ఆర్సి, సెప్టెంబర్ 16,తరంగాలు:** నల్లగొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో చేనేత హస్త కళ ప్రదర్శన,అమ్మకాలు ప్రారంభమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచేనేత వస్త్రాల గురించి ఆయన చెప్పడం జరిగింది. చేనేత వస ప్రదర్శనలో కలంకారి శారీస్ , డ్రెస్ మెటీరియల్స్ ,బెడ్ షీట్స్, లుంగీలు ఉన్నాయన్నారు. కొండపల్లి బొమ్మలు ఉన్నాయని అన్నారు.లెదర్ బ్యాగులు కూడా ఉన్నాయి అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.దసరా పండుగ వరకు ప్రదర్శన మరియు అమ్మకాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి ప్రదర్శన నిర్వాహకులు పవన్ కుమార్ మోడీ, అంజి , దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపాల స్వామి కాలువలు ఉట్ల పండుగ



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 16, (తరంగాలు):** గోపాల స్వామి కాలువలు ఉట్ల పండుగ సందర్భంగా జఫర్గడ్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య గోపాల స్వామి కాలువలు ఉట్ల పండుగ ఘనంగా నిర్వహించారు.ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం చిన్నారులు, పెద్దలతో కలిసి ఉట్టికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొట్టారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కన్నులపండువగా గురుపూజోత్సవం




**జఫర్గడ్ ప్రతినిధి,సెప్టెంబర్ 16, (తరంగాలు)**:ఉపాధ్యాయదినోత్సవకార్యక్రమసందర్భాన్నిపురస్కరించుకొనిమండలంలో పలువురు ఉపాధ్యాయులను,పాత్రికేయులను మండలవిద్యాశాఖ ఘనంగా సత్కరించడం జరిగింది. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి సుమన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ సుమన్ మాట్లాడుచూ మండలంలోఅంకిత భావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంఈఓను అభినందించారు, ఎంఈఓ రఘునందన్ మాట్లాడుచూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్రతో పాటు పాత్రికేయుల పాత్ర గొప్పదని వివరిస్తూ,వీరిని సన్మానించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలు,ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీతలను, బడిబాట కార్యక్రమంలో పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెంచిన ఉపాధ్యాయులను,పదవీ విరమణ చేయబోయే ఉపాధ్యాయులను శాలువలు,ప్రశంసా పత్రములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్,ఉన్నత ప్రధానోపాధ్యాయులు పద్మ, షారోన్ , ఫర్హ్వ త్ కౌసర్ ,మంగు జయప్రకాశ్ ,సీతారామయ్య,సదానందం,డీటీఎఫ్ ,పీఆర్ టీయూ ,యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ ,సీతారామయ్య, నాగరాజు, వేణుగోపాల్ ,రామారావు, పిట్టల మహేందర్ ,సీఆర్ పీలు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలను సందర్శించిన డీఐఈవో రవిబాబు

**విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాం అందజేత.**
**కళాశాల రికార్డులను తనిఖీ చేసిన జిల్లాఅధికారి.**
**అధ్యాపకులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచన.**



**పాలేరు ఆర్సీ,16 సెప్టెంబర్ ( తరంగాలు)** :విద్యార్థులను ఉన్నతంగా రాణించేవిధంగా అధ్యాపకులు తీర్చిదిద్దాలని జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి (డీఐఈవో) కే రవిబాబు కూసుమంచి జూనియర్ కళాశాలను మంగళవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీ వీరభద్రరావుకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల హాజరు శాతం గురించి ఆరా తీశారు. కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాలకు సంబంధించిన యూనిఫాం అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కృషి చేయాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. అప్పుడు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థులంతా కష్టపడి నూటికి నూరుశాతం రిజల్ట్ దిశగా అడుగులు వేయాలన్నారు, ఉపాధ్యాయులు ఆవిధంగా సిద్ధంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల పై గుంతలు, పిచ్చి మొక్కలను
# తొలగించిన పోలీస్ అధికారులు

**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 16, తరంగాలు**:
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఏర్పడిన క్రాక్స్, గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిడం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరవయ్య ఎస్. ఐ నరేష్ మరియు సిబ్బంది తాళ్లపూసపల్లి నుండి కేసముద్రం వరకు రోడ్డు క్లియర్ చేయడం జరిగింది. పోలీసు అధికారులు తీసుకుంటున్న చొరవపై రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.








# పరకాల దవాఖాన లో కాలు పట్టి లేవు



**పరకాల సెప్టెంబర్ 16 తరంగాలు** నాపేరు మేకల ప్రవీణ్ గ్రామం కౌకొండ, నేను రెండు రోజుల క్రితం ప్రమాదరిత్య నా కాలుకు గాయం కావడం జరిగింది. వైద్యం చేసుకోవడానికి మంగళవారం రోజున పరకాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖాన కి వెళ్లి కాలుకు ఎక్స్ రే తీసుకోగా కాలు ఎముక క్రాక్ వచ్చినట్లు డాక్టర్ చెప్పి రెడ్డు పట్టి రాయగా కట్టు కట్టించుకుందామని ల్యాబ్ కి వెళ్లగా పట్టి కరువయ్యింది. ఈ విషయాన్ని డ్యూటీ డాక్టర్ కి అడిగితే ఇక్కడ ఏమీ లేదు మీరు కావాలంటే ఎంజీఎం వెళ్లాలని చెప్పాడు, ఈ విషయాన్ని సూపరిండెంట్ గౌతమ్ కి ఫోన్ చేయగా కనీస స్పందన లేదు ఇక్కడ ఉన్న ఆర్ఎంఓ ని అడగగా నా చేతిలో ఏమీ లేదు అని బాధ్యతరహితంగా మాట్లాడారు. ఇంత ప్రమాదం జరుగుతున్న సూపర్డెంట్ గౌతమ్ కనీస స్పందన లేదు హాస్పటల్ నీ పట్టించుకోలేనీ సూపరిండెంట్ ని అర్జెంటుగా సస్పెండ్ చేయలని డీఎంహెచ్వో అప్పయ్య ని కోరుతున్నాను.

# ఇంటూరి భద్రమ్మ పార్థీవదేహానికి నివాళి

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర,**
**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కూరాకుల నాగభూషణం .**





**పాలేరు ఆర్సీ,16 సెప్టెంబర్ ( తరంగాలు)** డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి ఇంటూరి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించగా బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంలు మంగళవారం గోపాలరావుపేట గ్రామంలో శేఖర్ ఇంటికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రమ్మ మరణం కుటుంబానికి తీరని లోటన్నారు. శేఖర్ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సంతాపం తెలిపి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు, కూసుమంచి మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోండి



**పరకాల సెప్టెంబర్16 తరంగాలు** టిజియస్ ఆర్టీసీ సంస్థ అందిస్తున్న యాతదానం అస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి డిపో మేనేజర్ రాంప్రసాద్ లు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆర్టీసి సంస్థ ద్వారా ప్రారంబించిన యాత్రదానం కార్యక్రమానికి సంబంధించిన వారు ఆవిష్కరించారు. దేశంలోని సంస్థ ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆద్వర్యంలో యాత్రదానం కార్యక్రమాన్ని నిరాశ్రయాలు, వృద్దులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను వివిధ కార్చిక్రమాలైన దైవ దర్శనాలకు, విహారా యాత్రలకు, వైజ్ఞానిక యాత్రలకు, పున్యాక్షేత్రాలకు తీసుకు వెళ్ళడం ముఖ్య ఉద్దేశమన్యారు. దాతల విరాళం ద్వారా యాతృదానం సౌకర్యం కల్పించి వచ్చిన విరాళంతో తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలోని పుక్షేణాలకు, ప్యూత ప్రాంతాలకు వైజ్ఞనిక యాత్రలకు పంపించడం. తరుగుతుందన్నారు.

## మొక్కల పెంపకం ద్వారానే
# ఓజోన్ పొరను రక్షించగలం



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్.16, తరంగాలు:**ప్రపంచ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లోని విద్యార్థుల చేత %వా%3 ఆకారంలో ఓజోన్ పొర విశిష్టతను తెలియజేసే చిత్రాన్ని మరియు విద్యార్థుల చేత గొడుగులాగా సంరక్షణగ సూచించే విధంగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ ఓజోన్ పొరను ఒక గొడుగులాగా అందరం కలిసికట్టుగా సంరక్షించాలని అన్నారు. అలాగే కాలుష్యాన్ని నివారించి మొక్కలను పెంచడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏకాంబరం,బి. సత్యనారాయణ,టి. సదానందం,వి.నాగేందర్, ఆర్. బిక్షపతి, ఎం. యాకాంబరం , వి. రాజేంద్ర చారి, బి.బాల షో రెడ్డి, ఎండి జుబేర్ అలీ, కే పార్వతి, కొడారి రాములు,ఎం శ్రీనివాస్, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి నాగరాజు, ఏ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న ఎస్‌జిఎఫ్ఐ క్రీడా ఎంపిక పోటీలు

### మండల విద్యాధికారి కాలేరు యాదగిరి



**కేసముద్రంప్రతినిధి,సెప్టెంబర్. 16, తరంగాలు:**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు 18 సెప్టెంబర్ 2025 గురువారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 సంవత్సరాల లోపు విద్యార్థులు పుట్టిన తేదీ: 01-01-2009 మరియు 14 సంవత్సరాల లోపు, పుట్టిన తేదీ: 01-01-2012 లోపు జన్మించి ఉండాలి. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడలలో ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల బాల, బాలికలు ఈ క్రీడా ఎంపికలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన సదస్సు

### జెఎన్‌టియుహెచ్ విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం




**మహబూబాబాద్, సెప్టెంబర్. 16, తరంగాలు:** మహబూబాబాద్ పట్టణంలోని జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటిపిలు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారు. అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి, స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు సుమారు 300 మంది విద్యార్థిని,విద్యార్థులు మహబూబాబాద్ టౌన్ ఎస్సై అశోక్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల పెద్దన్న పాత్ర పోషిస్తున్న
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### పెరుమాండ్ల రామకృష్ణ






**పరకాల సెప్టెంబర్ 16 తరంగాలు**
కొన్ని దశాబ్దాల కాలంగా మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను మాదిగ గడపల్లోకి తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుడాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ తెలియజేశారు.మంగళవారం నాడు పరకాల నియోజకవర్గం లోని మహాదేవ ఫంక్షన్ హాల్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అణగారిని కులాలను తక్కువ చేసి మాట్లాడటం తోనే ఆయన ఓటమిపాలయ్యారని. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, ముఖ్యంగా మాదిగలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నారని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలందరి గెలుపులో కీలక కీలకపాత్ర పోషించారు అన్నారు. అసాధ్యం అనుకున్న వర్గీకరణ అంశాన్ని సుసాధ్యం చేసి భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ అమలు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నందువలనే అది సాధ్యమైందని తెలియజేస్తున్నాము అని అన్నారు. దండోరా ఉద్యమాన్ని మానవీయ ఉద్యమంగా గుర్తించి దండోరా పోరాటంలో చనిపోయిన అమరవీరుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల పరిహారం ఇవ్వడంతో పాటు ఉద్యోగాల కల్పనకు హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మాదిగల జనాభా కనుగుణంగా వార్డ్ మెంబర్ సర్పంచులు జడ్పిటిసి ఎంపిటిసి పదవులు జడ్పీ చైర్మన్లు ఎంపీపీ పదవులు ముఖ్యమంత్రి జనాభా కనుగుణంగా కేటాయిస్తారని పూర్తి నమ్మకం ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని లెదర్ పార్క్ భూములకు రక్షణ లేకుండా పోయిందని , వాటిని పున ప్రారంభించి మాదిగలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ పట్టా భూములతో సమానమైన హక్కులు అసైన్డ్ అసైన్డ్ భూమి పట్టాదారులకు ఇవ్వాలని త్వరలో ఏర్పాటు చేయబోయే అసైన్డ్ కమిటీలలో మాదిగలకు అవకాశం కల్పిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద పూర్తి నమ్మకం ఉందని అన్నారు. కమిటీల పునర్నిర్మాణంలో భాగంగా ఈరోజు పరకాలకు రావడం జరిగింది అన్ని గ్రామాలలో మాదిగ హక్కుల దండోరా కమిటీల నిర్మాణం చేసి జాతి ఐక్యతకు హక్కుల సాధనకు మాదిగలు అందరూ కలిసి రావాలని డాక్టర్ రామకృష్ణ సునీల్ మాదిగలు కోరారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా మాదిగ హక్కుల దండోరా పరకాల నియోజకవర్గం సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. మాదిగలకు ఎల్లప్పుడూ నేను తోడుంటా అన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బాధ్యులు పెండెల రాము మాదిగ పెండెల సారన్న రిటైర్డ్ టీచర్ మాదిగ పూరెల్ల సూర్యం మాదిగ పెండెల తిరుపతి మాదిగ బరిగల అనిల్ మాదిగ వడ్ల నవీన్ మాదిగ పెండెల ప్రసాద్ పొట్టి మాదిగ మొండి సమ్మయ్య మాదిగ బరిగల మొగిలి మాదిగ దుప్పటి సుధాకర్ మాదిగ గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ సదానందం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్

**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్.16, తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్,కళాశాలలో ఎలక్షన్ పై విద్యార్థులకు అవగాహన కోసం ప్రిన్సిపాల్ పరిమి నవీన్ పర్యవేక్షణ లో మంగళ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ,పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారు.దేశంలో,రాష్ట్రంలో, స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా చూపించారు. పిల్లల నుండి పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేయించారు.నియమావళి, ఓటర్ లిస్టు, బ్యాలెట్ పేపర్ ద్వారా మొత్తం



ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించారు.విద్యార్థులంతా ఓటు వేశారు. ఎలక్షన్ అధికారిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణచంద్ర లను ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, ప్రవళిక, అరుణ బాయ్, కృష్ణ నాయక్, పార్థసారథి, వీరబాబు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ , రేణుక,విద్యార్థులు తేజశ్రీ, శివాని యశ్వంత్ యాకాంబరం, నవీన్, వర్షిని,పాల్గొన్నారు.